Happy Work Anniversary. 1 St Year

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152


Good for Health

Best for Readers — THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


# దమ్ముంటే అక్కడికి రా!



- నువ్వో నేనో చూసుకుందాం..
- ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదు
- కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నాం
- కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు
- రుణ మాఫీ వడ్డీలకే సరిపోయింది..

షాద్‌నగర్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం షాద్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చావంటూ కేసీఆర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రా.. అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో

## ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

- 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.
- కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్
- ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు



## సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతు చేసిన అజ్జకొల్లు యువకులు



షణ్ముఖ వెలుగు,వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 31

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లో నే ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్పటికీ అవి కలలు గానే నిలిచిపోయాయి. కంప్యూటర్ యుగంలో మనిషి పోటీ పడి మేధాశక్తిని పెంపొందించుకుని అంతరిక్షంలో అడుగు పెడుతున్న ఈ రోజుల్లో రవాణా సౌకర్యం గుంతలు గుంతలుగా అధ్వానంగా మారడంతోపరిసర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి జిల్లా మదనా పురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా సొంత డబ్బులతో గుంతలు పడి ఉన్న అధ్వానంగా మారిన రోడ్డు ను ఎర్రగడ్డ నుంచి గ్రామం వరకు 5 కిలోమీటర్లు మట్టితో రోడ్డు గుంతలు పూడ్చి బాగు చేశారు.రోడ్డు మరమ్మతుల కోసం ప్రజా ప్రతినిధులు,అధికారులను విన్నవించినా పట్టించుకోకపోవడంతో యువకులు సొంత డబ్బుతో మరమ్మతులు చేయించారు. చేసేదేమీలేక సొంతగా డబ్బులు వెచ్చించి ఎక్స్‌కవేటర్ సహాయంతో శుక్రవారం రోడ్డుకు మరమ్మతులు చేయించినట్లు యువకులు తెలిపారు. గుంతలమయంగా మారిన రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోయాడని,తామే మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో జేసీ బీ అరుణ్, బాలకృష్ణ (చిన్న మన్నెం),షేక్ అశోక్, వెల్డింగ్ వెంకటేష్,కావలి భాను,ఎన్మూర్,చెన్నారెడ్డి ట్రాక్టర్ల సహకారంతో రోడ్డుపై గుంతల్లో మట్టి వేసి పూడ్చడం తో గ్రామస్థులు యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు కావలి అశోక్ కుమార్,ఏర్గటి మహేష్, లక్ష్మణ్,కుర్వ విష్ణు, రాజు,దేవేందర్,నాగరాజు, బాలరాజు,పాతమల్లి బాలకృష్ణ, శివ,జానకి రామ్, మొగిలి, తుంపల్లి కురుమూర్తి

## అందరికీ దేశాభివృద్ధి ఫలాలు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.
- మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది
- దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం
- అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం.



## రైతు భరోసా డబ్బులు వేయండి

- ఇది కొనసాగుతున్న పథకమే
- ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి?
- కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్

ఎన్నికలు గ్రాడ్యుయేట్లు టీచర్లకే పరిమితం. రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు. ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు. అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే. రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందే నని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే. ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే - మిగతా3లో

# నేను కొడితే మామూలుగా ఉండదు!



- గట్టిగా కొట్టడం తన అలవాటు
- గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా
- తాను ఎన్నో ప్రభుత్వాలను చూశా..
- ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు.
- కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ - మిగతా3లో



## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది
- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ.
- 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకం

## తెలంగాణ ఆర్థిక సంక్షోభం

# ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

- రాష్ట్ర ఖజానా ఖాళీ.. ఉద్యోగుల జీతాలకూ సమస్యే..
- కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు.. ప్రజాధనం దుర్వినియోగం
- దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం
- పెట్టుబడుల ఆహ్వానం.. కేవలం మాటల మూటలే
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలి
- గవర్నర్‌కు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విజ్ఞప్తి



## 'పేలవంగా ఉంది'

- 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు
- మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



# అందరికీ దేశాభివృద్ధి ఫలాలు

ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.

# వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్షాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు.



సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశండ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారుడ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.


ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం కేసులో

# తమిళనాడు కోర్టు సంచలన తీర్పు!

తమిళనాడు వెల్లూరులో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు మహిళా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నలుగురు నిందితులకు కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.25వేల జరిమానా విధించింది. 2022లో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటనను పలువురు సభ్యులు శాసనసభలో లేవనెత్తారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. మార్చి 16, 2022న, తమిళనాడులోని వెల్లూరులో ఒక మహిళా వైద్యురాలు తన స్నేహితుడితో కలిసి సినిమాకి వెళ్లారు. సినిమా అయ్యాక అర్ధరాత్రి ఇద్దరూ థియేటర్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో ఆటో అటువైపుగా వచ్చింది. అప్పటికే ఆ ఆటోలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. సదరు వైద్యురాలు డ్రైవర్‌ని ఆసుపత్రి వరకు వెళ్లాలని చెప్పింది. ఆ తర్వాత ఆటో ఎక్కి బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే కాకుండా.. మరో రూట్‌లో వెళ్లడంతో పాటు ఆటోను స్పీడ్‌గా నడపడం మొదలుపెట్టాడు. సదరు వైద్యురాలు ఎందుకు వేరే రూట్‌లో వెళ్తున్నామని డ్రైవర్‌ను ప్రశ్నించగా.. రాత్రి సమయంలో ఆ రూట్ మూసి ఉంటుందని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత శ్మశానవాటిక సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు. ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు డ్రైవర్ వైద్యురాలితో పాటో ఆమె మిత్రుడిని కొట్టి బెదిరించారు. ఆ తర్వాత ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద రూ.40వేలతో పాటు బంగారాన్ని సైతం లూటీ చేశారు. లేడీ డాక్టర్ కొద్దిరోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు



చేయలేదు. కొద్దిరోజులకు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తాగిన మత్తులో సామూహిక అత్యాచారం చేసినట్లు అంగీకరించారు. కొద్దిరోజులకు మిగతా నిందితులను సైతం అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ పార్థిబన్, రోజువారీ కూలీ మణి అలియాస్ మణికందన్, అతని స్నేహితులు భరత్, సంతోష్‌లను అరెస్టు చేశారు. ఐదో నిందితుడు మైనర్ కావడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన వెల్లూరు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టు) జడ్జి ఎస్ మాగేశ్వరి భాను రాక ముందు నిందితులను హాజరుపరచగా.. నలుగురు నిందితులను దోషులుగా తేలుస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించారు. రూ.25వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.


## దేశంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరు టెర్రరిస్టులు.. మట్టుబెట్టిన సైన్యం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో అక్రమచొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గురువారం రాత్రి పూంచ్ సెక్టార్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద ఇద్దరు ముష్కరులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. గుర్తించిన భద్రతా బలగాలు వారిని అడ్డుకునేందుకు యత్నించగా, ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎల్‌ఓసీ వద్ద రాత్రంతా కాల్పులు జరిగాయని, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టామని తెలిపింది. గత నెలలో కుల్గామ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డిసెంబర్ 18న కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారనే సమాచారంలో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు ముష్కరులు చనిపోయారు.

## మోదీ ఆమెరికా పర్యటనపై విదేశాంగ శాఖ ఏం చెప్పిందంటే?

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించే అవకాశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోనులో సంభాషించుకున్నారని, సాధ్యమైనంత త్వరగా మోదీ అమెరికాలో పర్యటించేందుకు ఇరుదేశాల అధికారులు కసరత్తు చేస్తున్నారని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఇండో-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా మోదీ పర్యటన ఉంటుందని, ఏ తేదీల్లో అమెరికా వెళ్తారనేది త్వరలోనే తెలియజేస్తామని వివరించారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాను ఇండియాకు రప్పించే విషయమై జైశ్వాల్ మాట్లాడుతూ, నిందితుడి పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసిందని, దీంతో సాధ్యమైనంత త్వరగా అతన్ని భారతదేశానికి అప్పగించేందుకు అవసరమైన విధివిధానాలపై అమెరికాతో సంప్రదింపులు సాగిస్తున్నామని చెప్పారు.



అక్రమ వలసలపై..

అక్రమ వలసలపై ఇండియా వైఖరి చాలా స్పష్టంగా ఉందని, వీటిని ఎట్టపరిస్థితుల్లోనూ అంగీకరించరాదన్నదే భారత్ వైఖరి అని తెలిపారు. మైగ్రోషన్, మొబిలిటీపై ఇండియా-యూఎస్ మధ్య పరస్పర సహకారం ఉందన్నారు. అక్రమ వలసల నిరోధానికి అవసరమైన ప్రక్రియతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## ఆప్‌కు షాక్.. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు రాజీనామా

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీకి శుక్రవారంనాడు రాజీనామా చేశారు. మరో ఐదు రోజుల్లో (ఫిబ్రవరి 5) పోలింగ్ ముంచుకొస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల రాజీనామా ఆ పార్టీలో అసంతృప్తి పెరిగిందనే సంకేతాలకు తావిస్తోందని అంటున్నారు. పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యేలలో భావనా గౌర్ (పాలం), రాజేష్ రిషి (జనక్‌పురి), మదన్‌లాల్ (కస్తూర్బా నగర్), రోహిత్ కుమార్ మెహ్రౌలియా (త్రిలోక్‌పురి), భూపిందర్ సింగ్ జూన్ (బిజ్వాసన్), నరేష్ యాదవ్ (మెహ్రౌలి) పవన్ కుమార్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. నరేష్ యాదవ్ శుక్రవారంఉదయం తన రాజీనామాను ప్రకటించడంలో పార్టీలో అంతర్గత కలహాలు ముదిరినట్టు ఊహాగానాలు మొదలయ్యారు. అయితే మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయడం పార్టీకి గట్టిదెబ్బగా అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం అరవింద్ కేజ్రీవాల్‌కు గట్టి సవాలు కావచ్చని చెబుతున్నారు.



ఎమ్మెల్యేల తదుపరి చర్య ఏమిటి?

అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోవడం, పార్టీలో అంతర్గత పరిస్థితులపై అసంతప్తి వంటి కారణాలు ఎమ్మెల్యేల రాజీనామాకు దారితీసినట్టు ప్రచారం జరుగుతుండగా, వీరి తదుపరి చర్యపై కూడా చర్చ జరుగుతోంది. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు మాత్రం వేరే పార్టీలో చేరే అవకాశాలపై ఇంతవరకూ ఎలాంటి ప్రకటన లేదు. మరోవైపు, ఎమ్మెల్యేల సామూహిక రాజీనామాపై ఆప్ సైతం అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, సామూహిక రాజీనామాలతో కీలక నియోజకవర్గాల్లో ఆప్ విజయావకాశాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'పేలవంగా ఉంది'..

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దీనిపై స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై వివాదం చెలరేగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించాలని సోనియా గాంధీని మీడియా ప్రతినిధులు అడిగారు. 'తప్పుడు వాగ్దానాలు' అని మెల్లగా ఆమె అన్నారు. 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయారు. పేలవంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించారు. తన తల్లి

## పేరు మార్పు పేపర్ ప్రకటన

సర్టిఫికెట్ లలో పెద్దిరాం ఆరతి వినోద్ తండ్రి పేరు వినోద్ అనే నా పేరు ను గొల్లవత్తుల ఆర్తి భర్త పేరు రవి గా మార్చబడింది మా ఇం. నెం 6-10/1 , గ్రామం మొగిలిపేట, మండలం మల్లాపూర్ జిల్లా జగిత్యాల గా కోర్టు అఫిడవిట్ ద్వారా మార్చుకోబడినది

# నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

– పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 31** నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు,ఆర్కే హాస్పిటల్ చైర్మన్ టీజిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బండారి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ నాయకులను, సభ్యులను, క్రీడాకారులను డాక్టర్ బండారి రాజ్ కుమార్ వారిని కలసి పట్టభద్రుల మద్దతు కోరారు. ఈసందర్భంగా వాకర్స్ తో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నిరుద్యోగుల పట్టభద్రుల, ప్రైవేటు ఉపాధ్యాయుల,వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులను అందరినీ కలుసుకొని ఆయా సమస్యలను అడిగి తెలుసుకుని తనను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే అన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగాలకై జాబు క్యాలెండర్ అమలు చేసే విధంగా పోరాడతానని అన్నారు, అన్ని ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్మెంట్ ప్రక్రియ జరుగుతున్నప్పుడు కొన్ని కారణాల వల్ల బ్యాక్ లాగ్ చేరకుండా రీ లింకువేస్మెంట్ అమలు చేసి తద్వారా ఒకటి -మూడు విధానంలో అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగాన్ని తొలగించేందుకు 5000 కోట్లు బడ్జెట్ కేటాయించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీల ప్రయోజనాల కోసం జీవో 29 జీవో 55 లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తానని ఈ సందర్భంగా బండారి రాజ్ కుమార్ హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు, నిరుద్యోగ గ్రాడ్యుయేటర్ కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, స్టడీ సర్కిల్స్ లైబ్రరీలు ఎక్కువ బ్రాంచీలు పెంచే విధంగా పాటుపడతానని అన్నారు. ప్రైవేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులకు,



అధ్యాపకులకు కనీస వేతన చట్టం తీసుకురావడానికి పోరాడతానని హామీ ఇచ్చారు. కార్పొరేట్ గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి కఠినమైన చట్టాలను అమలుకై, చిన్న పాఠశాలలను ప్రోత్సహించడానికి కృషి చేస్తానన్నారు. బోధన నైపుణ్యాలను పెంపొందించడానికి ఉచిత శిక్షణ సర్టిఫికేషన్ ఇవ్వడంతో పాటు ప్రైవేటు టీచర్లకు లెక్చరర్స్, జూనియర్ న్యాయవాదులకు కు ఆరోగ్య భీమా ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాడ్యుయేట్లు పెండింగ్ లో ఉన్న డి ఎ పి ఆర్ సి సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తానని, పాత పెన్షన్ పథకం కోసం పోరాడతానని రాజ్ కుమార్ హామీ ఇచ్చారు. మెడికల్ మరియు ఆరోగ్య శాఖ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అధునాతన పరికరాలను తెప్పించేందుకు ప్రభుత్వ వైద్యులు, పారా మెడికల్, నర్సింగ్ సిబ్బంది సంక్షేమం కోసం పోరాటం చేస్తానన్నారు. ఫార్మ్ డి, బి ఫార్మసీ, డి ఫార్మ్ గ్రాడ్యుయేషన్ వారికి ప్రభుత్వ హాస్పిటల్స్ పీహెచ్సీ లలో క్లినికల్ ఫార్మా సిస్ట్ గా ఉద్యోగాల కల్పన కు కృషి చేస్తానన్నారు. అలాగే ఫిజియోథెరపీ మండలి స్థాపనకు చిత్తశుద్ధితో పాటు పడుతానన్నారు. అంతేగాక ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎమ్మెల్సీ గా చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని డాక్టర్ రాజకుమార్ హామీ ఇచ్చారు. అందుకని అంకితభావంతో ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిన తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా గెలిపించి అందరూ సహాయ సహకారాలు అందించాలని బండారి రాజ్ కుమార్ పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మరియు తాజా మాజీ కౌన్సిలర్ కేసి రెడ్డి లావణ్య నరసింహారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎండి మతిన్ , పిడి కే రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి, వాకర్స్ సదానందం, రవీందర్, దామోదర్ రెడ్డి, వేణు, సారయ్య, భాస్కర్, రమేష్, ఐలయ్య, శ్రీనివాస్, రఘునాథం, శాంతయ్య, కే ప్రభాకర్, సదానందం, తిరుపతి, ఫుట్ బాల్, హాకీ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్

గద్దర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 31** :తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన సాహిత్యం ద్వారా ఊపిరి పోసిన మహోన్నత వ్యక్తి,ప్రజా యుద్ధ నౌక, గాయకుడు దివంగత గద్దర్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కొనియాడారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ...పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికీ కూడు,గూడు,నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పర్చారని పేరొన్నారు.తెలంగాణ జనసమితి,తెలంగాణ జనసభ తో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తుచేశారు.పాటను తూటా గా మార్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులు గా తమ ప్రభుత్వం మార్చిందని తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు,వనపర్తి మార్కెట్ చైర్మన్ లు ప్రమోదిని రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్,ఎండి షకిల్, నరసింహ్మనాయుడు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగరాయి రాజేష్,వనం మల్లేష్ యాదవ్,బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మరిపెడ ఏడిఈ గా బాధ్యతలు స్వీకరించిన అజయ్



**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 31** మరిపెడ ఏడిఈ గా అజయ్ శుక్రవారం మరిపెడ సబ్ డివిజన్ కార్యాలయం లో తొర్రూరు డి ఈ మధుసూదన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖలో సాధారణ బదిలీ లో భాగంగా ఏ డి ఈ లోక్ నాథ్ రెడ్డి నిజామాబాద్ సర్కిల్ కు బదిలీ అయ్యారు. మరిపెడ మండలం లోని ఎల్లంపేట ఏ ఈ గా విధులు నిర్వహిస్తున్న అజయ్ ను మరిపెడ ఏ డి ఈ గా అదనపు బాధ్యతలో నియమించారు. మరిపెడ,చిన్న గూడూరు ఏ ఈ లు పావని, నవ్య, సబ్ ఇంజనీర్ లు మహముద్, రూబీ నా, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## వేంపల్లి లో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 31**:మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అచ్చ శ్రీను ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోతు శేఖర్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు రొడ్డ రాజు, సంద కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ -విద్యుత్ ఎస్ఈ నరేష్





-ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించిన ఎస్ ఈ

**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 31:** రానున్న వేసవి లో మెరుగైన నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు నిరంతర విద్యుత్ సరఫరా కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసినట్లు ఎన్పీడీసీఎల్ మహబూబాబాద్ ఎస్ ఈ నరేష్ అన్నారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బోడా అమృతండా శివారులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఎస్ ఈ నరేష్ పరిశీలించారు. అనంతరం తొర్రూరు డివిజనల్ అధికారి మధుసూదన్ తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. మరిపెడ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎక్కడెక్కడ ఉన్నదో గుర్తించామని సమ్మర్ యాక్షన్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.టౌన్ లో ఒకటి 160కెవిఏ, నాలుగు 100 కెవిఏ లు, మరిపెడ రూరల్ లో ఇరవై ఆరు 25 కేవీఏ లైటింగ్ డి టి ఆర్ లను సమ్మర్ ప్లాన్ లో ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ బి. అజయ్, ఏఈ లు పావని, నవ్య తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భారాస రాష్ట్ర నాయకులు గొల్లూరు అంజయ్య దంపతులు

**షణ్ముఖ వెలుగు హైదరాబాద్ సర్కిల్ ప్రతినిధి జనవరి 31:** సికింద్రాబాద్ ,సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన గొల్లూరి పాలీన - ఆనంద్ దంపతుల కుమారుడు గొల్లూరి అమృత్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య- నాగలక్ష్మి దంపతులు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కార్యవర్గంలో హుజురాబాద్ ప్రాంత వాసులకు చోటు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 31:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా వల్లకాటీ రాజ్ కుమార్ ఎన్నికైన తదుపరి రాష్ట్ర కార్యవర్గంలో హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణను "రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాట్రపల్లి గ్రామానికి చెందిన చిలుకమారీ శ్రీనివాస్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వల్లకాటీ రాజ్ కుమార్ ప్రమాణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తూ పద్మశాలి సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర నాయకత్వం ప్రశంశలు పొంది నేడు రాష్ట్ర కార్యవర్గములో చోటు దక్కించు కోవడం, అది తగిన గుర్తిపు లభించడం పట్ల హుజూరాబాద్ మండల పద్మశాలి కుల బాంధవులు హర్షం వ్యక్తం చేస్తారు. గతంతో కరీంనగర్ జిల్లా పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం సభ్యునిగా పని చేసి నేడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పనిచేసే అవకాశం లభించడం హర్ష నియమని సంగెం సత్యనారాయణను అలాగే రాష్ట్ర కార్యదర్శిగా చిలుకమారి శ్రీనివాస్ పనిచేసే అవకాశం లభంచడం పట్ల హుజూరాబాద్ పట్టణ, మండల పద్మశాలి కుల బాంధవులు అభినందనలు తెలిపారు.

## బండలాగుడు పోటీలతో పెబ్బేరులో పండగ వాతావరణం...

సాంప్రదాయ పోటీలు సంస్కృతికి చిహ్నాలు...

సీనియర్ విభాగ వృషభరాజ బండ లాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 31:** బండ లాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండ లాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండ లాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండ లాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గెలుపొందే విజేతలకు ఎమ్మెల్యే మొదటి బహుమతిగా 2,20,000 అందజేయాలని సూచిస్తూ నిర్వాహకులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పశు పోషకులు ,నిర్వాహకులు ,రైతు సంఘం నాయకులు,మండల పరిధిలోని గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చౌడేశ్వరి దేవి అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 31:** పెబ్బేరు పట్టణ గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా కొలువైన అమ్మ వారిని శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో జాతర పరిసరాలు కలియ తిరుగుతూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరచారు,ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన ఓ వ్యక్తి రిమాండ్ కు తరలింపు

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 31:** ఎల్లారెడ్డి పేట గ్రామ శివారులో మడేలయ్య స్వామి ఆలయం వద్ద వ్యవసాయ విద్యుత్ వైర్ ను చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రజక కులానికి చెందిన మడేలయ్య స్వామి ఆలయం వద్ద ఆలయానికి మంచినీటి కోసం కుల సంఘం సభ్యులు 8000 రూపాయల ఖర్చు చేసి 100 గజాల విద్యుత్తు వైర్లను అమర్చారు. జనవరి 8వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ఆలయ చైర్మన్ దీటి నరసయ్య ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఎల్లారెడ్డి పేట లోని రెండవ బైపాస్ లో వాహనాలను తనిఖీలు చేస్తుండగా గంభీరావుపేట మండలం గజ సింగవరం రాజరాజేశ్వర కాలనీకి చెందిన శివరాత్రి శ్రీనివాస్ అనే వ్యక్తి విద్యుత్తు వైర్ తో విద్యుత్తు వైర్ తో పట్టు పడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎల్లారెడ్డి పేట గ్రామ మడేలయ్య స్వామి ఆలయం వద్ద చోరీ చేశానని ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## పోలీస్ స్టేషన్ లో ఎఎస్సై కిషన్ రావు దంపతులకు వీడ్కోలు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 31:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న కిషన్ రావు సేవలు అభినందనీయమని సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత నాలుగేళ్లుగా ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న కిషన్ రావు పదవి విరమణ పొందగా శుక్రవారం కిషన్ రావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగంలో పదవి విరమణ సహజమేనని తను ఇన్నేళ్ల పాటు వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు బాధ్యతగా నిర్వహించి పదవి విరమణ పొందారని పేర్కొన్నారు. ఇప్పుడు తను కుటుంబ సభ్యులతో స్వేచ్ఛాయుత వాతావరణంలో గడపాలని కోరారు. ఏ ఎస్సై కిషన్ రావును సన్మానించి వీడ్కోలు తెలిపిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పూల మాలలు వేసి మెమోంటో అందించి సన్మానించి పోలీస్ శాఖకు చేసిన సేవలకు అభినందనలు తెలిపారు.

## పొదిలి పట్టణంలోని “ది పొదిలి కేఫ్” నందు షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే



పొదిలి పట్టణంలోని “ది పొదిలి కేఫ్” నందు షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల మరియు పట్టణ టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## పోస్ట్ఆఫీస్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 31:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఎస్పీ భూమన్న,ఐబీపీ మేనేజర్ రాజశేఖర్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూరం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కంబాళాపురం మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,విష్ణు కార్యదర్శి శ్రీను,మాజీ వార్డ్ మెంబర్ మదిలేటి,సోషల్ మీడియా రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు బహుజన రమేష్,రాము నాయక్,ఖాజా పాషా,మల్లేష్ మరియు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కారు డ్రైవర్స్ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 31:** కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా సదానందం గౌరవ అధ్యక్షులుగా గందే శ్రీనివాస్,గౌరవ సలహాదారులు గా ప్రతాప శ్రీనివాస్, వెంకటస్వామి ఉపాధ్యక్షులుగా కొలిపాక సాయిరాం, కొండూరి కిరణ్, కార్యదర్శిగా కందుల స్వామి పటేల్, కోశాధికారులుగా మైస కరుణాకర్, ఆకుల విక్రమ్, కార్యవర్గ సభ్యులుగా కోలే బాబు, తుపాకుల శరత్, ఆకుల తిరుపతి, నాగరాజు, బావు రాజు, చింత శ్రీనివాస్, ఎర్ర వంశీ, మొలుగురి భాస్కర్ సంపత్, సదానందం, దండ బోయిన నాగరాజు, గడ్డం విశాల్, పప్పు రాజు, బోడ వెంకటేష్, చిట్టి మల్ల రాజు, శ్యామ్, బండ రమేష్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు మైస సదానందం తెలిపారు.

# వైభవంగా సమ్మక్క- సారలమ్మ గద్దెల ప్రతిష్టాపన మహోత్సవం


దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 31:** వరంగల్ నర్సంపేట పట్టణ పరిధిలోని రాజు పేట గ్రామం వద్ద దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి తన గృహం వద్ద శుక్రవారం సమ్మక్క – సారలమ్మ గద్దెలు , కాళీ మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు (కమ్మపల్లి) కారంపూడి క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా విఘ్నేశ్వర పూజ , వనం పూజ , చండి హెూమం , భైరవ హెూమం , నవగ్రహ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిరమల్ల సమ్మక్క ఆలయ పూజారి చంద వీరయ్య చేతుల మీదుగా సమ్మక్క – సారలమ్మ గద్దెలు , కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజు పేట ,గార్లగడ్డ తండా గ్రామ పెద్దలు నర్సయ్య భుజంగ రావు సురేష్ ,శ్రీను మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు,నర్సంపేట పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదేవత లకు మొక్కులు చెల్లించుకున్నారు.

**నర్సంపేట ప్రాంతంలో సమ్మక్క – సారలమ్మ దేవాలయం :**

నర్సంపేట –రాజు పేట వద్ద సమ్మక్క – సారలమ్మ ఆలయ నిర్మాణ కర్త ఆలయ పూజారి దేశ గురువు సంజీవ కుమార్





సిద్ధాంతి మాట్లాడుతూ వన దేవత లైన ఆది పరాశక్తి సమ్మక్క–సారలమ్మ దేవతలు మా పూర్వీకుల నుండి ఇంటి ఇలవేల్పు గా వెలుగొందుతుంది. మానవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మా పూర్వీకుల నుంచి నేర్చుకున్న సకల దోష నివారణ పూజలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఎదైనా సమస్యపై దోష నివారణకు గాను 8801803636 , 9989583007 నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరన్నారు. మేడారం ఖమ్మం పరిసర ప్రాంత గ్రామాల్లో నూట పదికి పైగా గామ దేవతలు (బొడ్రాయి ) ప్రతిష్ట కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కొట్లపెల్లి గ్రామం నందు బొడ్రాయి ప్రతిష్టించడం నాలుగేళ్ళ క్రితం అమ్మవారి ఆజ్ఞ మేరకు కొట్లపెల్లి – ఏల్లాపూర్ వద్ద షెడ్డు ఏర్పాటు చేసి పులి ఆకారం గల రక్త సారలమ్మ విగ్రహాం ప్రతిష్టించినట్లు తెలిపారు. అలా దేవుళ్ళ కార్యక్రమాలు చేపడుతున్న నాకు మీ ఇంటి వద్ద దేవాలయం ఏర్పాటు చేస్తే నీకు అన్నీ విధాల సహాకరిస్తానని వన దేవతలు కళలో కనిపించినట్లు తెలిపారు. ఈమేరకు నర్సంపేట ప్రాంత వాసులకు అందుబాటులో రాజుపేట వద్ద సమ్మక్క –సారలమ్మ గద్దెలతో పాటు కాళీమాత విగ్రహాన్ని ప్రతిష్టించి సమ్మక్క–సారలమ్మ దేవాలయంను నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు దేవాలయాన్ని సందర్శించుకుని వనదేవత ల అనుగ్రహం పొందవచ్చునన్నారు.

## సోషల్ మీడియా సహకారంతో
# జిల్లా బిఆర్ఎస్ పార్టీకి పునః వైభవం తీసుకురావాలి

-వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ మాధవరావు

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 31:** శ్రీరంగాపూరం మండల కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాలతో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ మాధవరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా పరంగా వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీని పునర్ వైభవం తీసుకురావాలని,ఆరు పథకాల సాకుతో ప్రజలను మరియు రైతులను చాలా రోజులుగా కాంగ్రెస్ పార్టీ కాలం వెలిబుస్తుందని,సోషల్ మీడియా పరంగా ప్రతి మండలంలో పటిష్టంగా ఉండాలని,కేవలం దుష్ప్రచారం వల్ల ప్రభుత్వాన్ని కోల్పోయామని,అయినా కానీ ప్రతిపక్ష హెూదాలో తిరిగి పుంజుకొని ప్రజల్లో బలంగా ఉండాలని వారు తెలిపారు. అనంతరం మండల సోషల్ మీడియా కమిటీ ఏర్పాటు లో భాగంగా సోషల్ మీడియా కన్వీనర్ గా పర్వతాలు మరియు ప్రధాన కార్యదర్శిగా విష్ణు సాగర్ లను నియమించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్



వెంకటస్వామి,మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు గౌడ్ నాయక్, మాజీ సర్పంచులు ఆంజనేయులు ,రాధాకృష్ణ, బక్కన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శివసాగర్, కో ఆప్షన్ మెంబర్ ఆరిఫ్, బిఆర్ఎస్ కార్యకర్తలు పృథ్వీరాజ్,అర్జున్ యాదవ్, సంపత్ కుమార్, రాజు, వెంకటేష్,కృష్ణయ్య,సిరాజ్ ,విజయ వర్ధన్ రెడ్డి, పరశురాం,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భాంధవుడిగా వోడితల ప్రణవ్

- వోడితల ప్రణవ్ ను
- ఘనంగా సన్మానించిన దళిత బంధు సాధన సమితి నాయకులు
- పొన్నం, ప్రణవ్ సేవలు మరువలేనివి
- దళితుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 31** నియోజకవర్గంలో దళితుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని అలాగే దళిత బంధు నిధులను విడుదల చేయడానికి తమ వంతు కృషి చేశానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ అన్నారు. సింగాపురంలోని తన నివాసంలో హుజురాబాద్ నియోజకవర్గ దళిత బంధు రెండవ విడుత





సాధన సమితి సభ్యులు వోడితల ప్రణవ్ ను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత బంధు రెండవ విడత నిధుల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సేవలు మరువలేనివని,తాము పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రణవ్ విజ్ఞాపనను అందజేయగా తమ విజ్ఞాపన అందుకున్న ప్రణవ్ కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి దళిత బంధు నిధుల విడుదల చేయడాని కృషి చేశారని వారికి దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత బందు రెండవ విడుత సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్,అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, మహంకాళి రమేష్, రామంచ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ పట్టణంలో వాసవ మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు భీమ్ గల్ మండలం ప్రతినిధి జనవరి 31:** నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ పట్టణంలో వాసవి మాత దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్బంగా స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అంగరంగ వైభవంగా జరిపారు. పట్టణ సంఘం ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం, మహిళా మణులు చే కుంకుమ పూజలు అమ్మవారి చరిత్ర పారాయణం అమ్మవారికి మంగళ హారతులతో 80 కుటుంబాలు అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు .ఇట్టి కార్యక్రమంలో భీంగల్ ఆర్యవైశ్య అధ్యక్షుడు లాబి శెట్టి సురేష్, పల్లి కొండ రమేష్, గరి పెల్లి సుదర్శన్, నవత శీను దేవర శెట్టి శీను,లింగం, మండల అధ్యక్షుడు పి బైరయ్య గట్టు రవీందర్, ముత్యం ప్రకాష్, కొత్త శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉడ్-బాల్ టోర్నమెంట్ లో

# తెలంగాణ రాష్ట్ర జట్ల విజయ ప్రభంజనాలు






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్నూలు జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఔట్-డోర్ స్టేడియంలో జరిగిన 2వ సౌత్ జోన్ సబ్ - జూనియర్, జూనియర్, సీనియర్ ఉడ్ బాల్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న క్రీడాకారులు సీనియర్ సింగిల్ బాలుర విభాగంలో ఫణి కుమార్ ఫైనల్ లో తమిళనాడు రాష్ట్ర జట్టుతో తెలంగాణ రాష్ట్ర జట్లు హోరా హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు రెండవ స్థానంలో వెండి పతాకాన్ని కైవసం చేసుకుంది. మరో సీనియర్ సింగిల్ బాలుర విభాగంలో అవినాష్ సెమీ ఫైనల్లో పాండిచ్చేరి రాష్ట్రం జట్టు తో తెలంగాణ రాష్ట్రం జట్టు పోరాడి మూడవ స్థానంలో రజత పతాకాన్ని సాధించింది. అలాగే సబ్ జూనియర్ బాలురు గ్రూప్ విభాగంలో, విష్ణు,జశ్వంత్, శశి వర్ధన్, విఘ్నేష్ కుమార్,లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జట్టు తో తెలంగాణ రాష్ట్ర జట్టు హోరా హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానంతో బంగారు పతాకాన్ని సాధించింది. అలాగే జూనియర్ - గ్రూప్ బాలుర - విభాగంలో కార్తీక్,తానేష్, డి. విజయ్ కుమార్,లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుతో తెలంగాణ రాష్ట్ర జట్లు తలపడగా తెలంగాణ రాష్ట్ర జట్టు రెండవ స్థానం,వెండి పతకాన్ని కైవసం చేసుకుంది. 2వ సౌత్ జోన్ ఉడ్-బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రానికి బంగారు, వెండి, రజత, పతాకాలను సాధించిన తెలంగాణ రాష్ట్ర జట్ల క్రీడాకారులను,ఉడ్ - బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె. ఆదర్శ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్-బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.రహమత్ క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్. ఫణి,నవీన్,అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# పోరుమల్ల ను ఎస్సీ రిజర్వేషన్ స్థానంగా కేటాయించాలని ఎంపీడీవో ఆర్టీవో లకు వినతి పత్రం అందజేత




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 31:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ఇంత వరకు ఒకసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ స్థానాలను గ్రామానికి కేటాయించాలేదు అని ఇప్పటికైనా స్థానిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ స్థానాలు గా కేటాయించాలని మేడిపల్లి ఎంపీడీవో పద్మావతి, ఆర్డీవో లకు, వినతి పత్రం అందజేశారు గ్రామంలో 35 శాతం ఎస్సీ సామాజిక వర్గాలు ఉన్నాయని కావున ఈ సారైనా స్థానిక సర్పంచు ఎంపీటీసీ ఎన్నికల్లో ఎస్సీ స్థానాలను పోరుమల్ల గ్రామానికి కేటాయించాలని గ్రామానికి చెందిన సవనపల్లి రెడ్డి ,చిట్యాల రాజేందర్, సవన పెల్లి అరవింద్, మంద హరికృష్ణ, సవన పెల్లి శేఖర్ ,పోడేటి నరసయ్య, సామిల్ తదితరులు ఎంపిడివో ఆర్ డిఓ లకు విజ్ఞప్తి చేశారు

# దమ్ముంటే అక్కడికి రా..

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

**హామీలు ఇచ్చి..**

పాలమూరును సైతం కేసీఆర్ ఎండబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారని.. కానీ ఎవరూ బాధపడడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చామని గుర్తు చేశారు.

రుణ మాఫీ వడ్డిలకే సరిపోయింది..

గత ప్రభుత్వం విద్యా శాఖను సైతం నిర్వీర్యం చేసిందంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. ఆ ధనిక రాష్ట్రం తెలంగాణను కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. 2023లో తమకు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి అప్పగించారన్నారు. గత ప్రభుత్వం రూ.18 వేల కోట్లే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. 60 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరం..**

సోషల్ మీడియాలో తన కంటే ఎక్కువ లైక్‌లు.. వచ్చాయని కేసీఆర్ చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర మంత్రి, సీఎంగా చేసిన వ్యక్తి.. లైక్‌లు ఎక్కువ వచ్చాయని సంబరపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొను.. నువ్వో నేనో చూసుకుందామని కేసీఆర్‌కు స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు.. ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయన్నారు.

**బీఆర్ఎస్ మారలేదు...**

ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదని చెప్పారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఆ క్రమంలో150 ఏళ్లు పూర్తి చేసుకొన్న మొగిలిగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగిలిగిద్ద పాఠశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎందరో ప్రముఖులు ఈ పాఠశాల్లో చదివారని గుర్తు చేశారు. అలాగే ఈ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి.. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికా రులను ఆదేశించానని చెప్పారు. మొగిలిగిద్దకు సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**55 రోజుల్లోనే..**

గత ప్రభుత్వం హయాంలో టీచర్ నియామకాలు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే ఏళ్ల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. కానీ తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇక గత ప్రభుత్వం యూనివర్సిటీలను సైతం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత సర్కార్.. వాటిని పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం రాగానే వీసీలను నియమించామని.. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఖర్చు కాదు.. భవిష్యత్తుపై పెట్టుబడి..

విద్యపై చేసేది ఖర్చు కాదని.. భవిష్యత్తుపై పెట్టుబడి అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విద్యా శాఖ తన వద్దే ఉందని.. నిత్యం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచ లేదన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచాలని.. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

మట్టిలో మాణిక్యాలు..

దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా.. బంగారు పతకం సాధించలేదని.. కానీ దక్షిణకొరియాలో కోటి మంది ఉన్నా 32 బంగారు పతకాలు సాధించిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలతోపాటు నగదు ప్రోత్సహకాలు సైతం ఇస్తున్నామన్నారు. గతంలో సమాజ సమస్యలను సైతం.. యూనివర్సిటీ విద్యార్థులు పరిష్కరించేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం యూనివర్సిటీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను సైతం బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా లోపాలుంటే సవరించుకుని తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతు భరోసా డబ్బులు వేయండి

-మొదటిపేజీ తరువాయి

ఊరుకునేది లేదు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని,

## నేను కొడితే మామూలుగా ఉండదు!

-మొదటిపేజీ తరువాయి

మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు.

## ఎఫ్పిఎస్టి ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 31:** మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ నందు ఎఫ్పిఎస్టి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని 10 గ్రామాల పాఠశాలల నుండి 28 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎఫ్పిఎస్టి మండల అధ్యక్షులు బందరు కంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యార్థుల్లో నుండి జడ్పి హెచ్ ఎస్ వి వి రావు పేట గ్రామానికి చెందిన ఎన్ మణికంఠ , జడ్పి హెచ్ ఎస్ రాఘవ పేటకు చెందిన విద్యార్థి పి. సంతోష్, మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని కె. కీర్తన జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం ఎంఈఓ దామోదర్ రెడ్డి విజేతలను ప్రకటించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పిఎస్టి మండల ప్రధాన కార్యదర్శి లింగన్న, కోశాధికారి రమేష్, గైడ్ టీచర్లు అంజయ్య, రమణారావు, సత్య ప్రకాష్ ప్రేమల, జలపతి రెడ్డి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుర్వ రామాంజనేయులు మరణించడం డివిజన్ ప్రజలకు తీరని లోటు -గొల్లూరి అంజయ్య



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 31:** ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హౌసింగ్ డివిజన్ న్యూ నర్సింహా నగర్ నివాసి, బిఆర్ఎస్ పార్టీలో సుదీర్ఘ నాయకుడిగా ఉంటూ, సున్నితమైన మనసుతో ఎప్పుడు చిరునవ్వుతో పలకరించే "కీ.శే.కుర్వ రామాంజనేయులు " కుంభ మేళాకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా వారి భౌతికకాయానికి పూల దండను వేసి నివాళులు అర్పించిన బారాస రాష్ట్ర నాయకులు జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య అనంతరం ఆయన మాట్లాడుతూ రామాంజనేయులు లేని లోటు తీరనిదని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారాస డివిజన్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్క పెళ్లిలో తల్లి కూతుర్లు అదృశ్యం కేసు నమోదు

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 31:** ఎల్లారెడ్డి పేట మండలం అక్క పెల్లి గ్రామానికి చెందిన బిట్ల మల్లేశం భార్య స్రవంతి, తన కూతురు ఐదు సంవత్సరాల శ్రీ మోక్ష లు జనవరి 28 రోజున సాయంత్రం నాలుగు గంటలకు అత్త బిట్టు లక్ష్మితో స్రవంతి కూతురు శ్రీ మోక్ష లు తన తల్లి గారింటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లారని నేను బంధువుల ఇళ్లలో చుట్టుపక్క వారి ఇల్లు లో వెతికినా నా భార్య కూతురు ఆచూకీ లభించకపోవడంతో భర్త బిట్ల మల్లేశం శుక్రవారం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి పేట ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మొదటి ర్యాంకు సాధించిన గంప రుషిత



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 31:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు లో స్థానిక భీమారం మండల కేంద్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గంప రుషిత మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది ప్రథమ ర్యాంకు సాధించిన రుషిత ను పాఠశాల యాజమాన్యం గ్రామస్థులు అభినందించారు

## ఇంకా ఎంత సమయం కావాలి?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా ?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు.





# విజయ్ దేవరకొండ కొత్త సినిమా సామ్రాజ్యం?

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ మూవీ టైటిల్‌కి సంబంధించి నిర్మాత నాగవంశీ నేడు ఒక పోస్ట్ పెట్టాడు. మీ అందరి (విజయ్ అభిమానుల) నిందల తర్వాత.. నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. అయితే నాగవంశీ ప్రకటించడమే ఆలస్యం ఈ సినిమా టైటిల్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక పేరు హల్చల్ చేస్తోంది. ఈ సినిమాకు సామ్రాజ్యం అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. తన సామ్రాజ్యం కోసం విజయ్ ఏం చేశాడు.. ? అనే స్టోరీతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ చాలా కొత్తగా ఉందని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంలో పోలీస్‌తో పాటు ఖైదీగా విజయ్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి.

# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు.. స్పెషల్ లుక్‌తో సూపర్ హైప్

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా అన్షుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు. ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది.






# 'తమిళ్ అమ్మాయి' కీర్తి సురేశ్..

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళం, హిందీలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. పెళ్లి అనంతరం వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా తన ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించిన అద్భుతమైన ఫొటోలను కీర్తి షేర్ చేసింది. 'తమిళ్ అమ్మాయి' అంటూ సంగీత్, మెహందీ ఫొటోలను పంచుకుంది. ఈ వేడుకల్లో కీర్తి ఎంతో జాయ్‌ఫుల్‌గా కనిపించింది. తన భర్త ఆంటోనీతో ఆటోలో వచ్చిన ఈ బ్యూటీ డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది. సంగీత్ సందర్భంగా కీర్తి ధరించిన డ్రెస్ మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# స్పిరిట్ షూటింగ్‌కు ముహూర్తం ఫిక్స్!

సలార్, కల్కి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సొంతం చేసుకున్నాడు పాన్ ఇండియా స్టార్ నటుడు ప్రభాస్. ప్రస్తుతం ఈ స్టార్ హీరో చేతిలో దాదాపు అరడజనుకు పైగా సినిమాలున్నాయి. కాగా కొవిడ్‌కి ముందు ఏడాదిలో ప్రభాస్ ఒక్క సినిమా మాత్రమే రిలీజయ్యేది. అయితే 2023లో ఆ రూల్ ని బ్రేక్ చేశాడు ప్రభాస్. 2023లో డార్లింగ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. కానీ 2024లో మళ్లీ కల్కి సినిమా మాత్రమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు ఏడాదికి రెండు సినిమాల రూల్ ను కచ్చితంగా ఫాలో అవ్వాలని ప్రభాస్ గట్టిగా అనుకుంటున్నాడట. అందులో భాగంగానే ఈ ఏడాది డార్లింగ్ నటించిన రెండు సినిమాలు రిలీజ్ కానున్నాయని తెలుస్తోంది. త్వరలోనే ప్రభాస్ కొత్త సినిమా షూటింగ్ కూడా ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. వీటితో పాటు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' సినిమా షూటింగ్ కూడా స్టార్ట్ చేయనున్నాడు డార్లింగ్. మేలో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌ను ప్రారంభించే అవకాశముంది. ఏడాదిలోగా ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. 2026 ప్రారంభంలో లేదా మధ్యలో స్పిరిట్ విడుదల అయ్యే అవకాశముంది. నిజాయతీపరుడైన ఓ పోలీస్ ఆఫీసర్ పగ ప్రతీకార కథతో 'స్పిరిట్' సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. తన నిజాయితీ కారణంగా ఉద్యోగం పోగొట్టుకున్న ఓ పోలీసు అధికారి తన కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నించిన విలన్‌ని వేటాడడం అనే కథాంశంతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. సినిమా ఫస్ట్ హాఫ్‌లో నిజాయితీగా, క్రమశిక్షణతో ఉండే ప్రభాస్ సెకండ్ హాఫ్‌లో మోస్ట్ వయలెంట్ గా కనిపించనున్నడని టాక్ . 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి ఈ స్పిరిట్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం తన గత రెండు చిత్రాలకు భిన్నంగా ఉంటుందని ఇది వరకే సందీప్ వంగా తెలిపారు. బాలీవుడ్ కు చెందిన భూషణ్ కుమార్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించనున్నారు.




# 'తండేల్' కోసం రాబోతున్న పుష్పరాజ్!

పుష్ప 2 సినిమాతో ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు. నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఒక మూవీ వేడుకకు వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఆయన అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com